క్లుప్తంగా

స్త్రీనిధి చెల్లింపులు సులభతరం

మందస: స్త్రీనిధి చెల్లింపులు ఇకపై సులభతరమవుతుందని సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు, స్త్రీనిధి క్లస్టర్ మేనేజర్ కరిమి సాయిరాం అన్నారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో బుధవారం పేటీఎం మిషన్లను అందజేశారు. సీసీలు కిశోర్, తేజ, ముఖలింగం ఉన్నారు.

ఏపీఎన్‌జీవో అధ్యక్షుడికి సత్కారం



గోపాల్‌ను సత్కరిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస ఏపీఎన్‌జీవో అధ్యక్షుడు, రెంటికోట పీహెచ్‌సీ ఫార్మసిస్టు బోనెల గోపాల్‌కు డీఎల్‌డీఏ (జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ) సభ్యుడుగా ఎన్నికయ్యారు. దీంతో అతన్ని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. మున్సిపాలిటీ 16వవార్డు శ్రీనివాసనగర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా మహిళా కమిటీ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ రోణంకి శాంతికుమారి చేతులమీదుగా గోపాల్‌ను సన్మానించి జ్ఞాపిక అందజేశారు.

కుష్టువ్యాధిపై అవగాహన ర్యాలీ



ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

కోటబొమ్మాళి: అవగాహనంతోనే కుష్టువ్యాధి నివారణ సాధ్యమని తిలారు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ మెండ మనీషా అన్నారు. తిలారు గ్రామంలో కుష్టువ్యాధి నివారణపై వైద్యసిబ్బందితో బుధవారం అవగాహనా ర్యాలీ చేపట్టారు. డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వాన సురేష్ ఉన్నారు.

కుష్టువ్యాధి నిర్ధారణకు సర్వే

కవిటి: కుష్టువ్యాధి నిర్ధారణ కోసం గ్రామాల్లో సర్వే చేపడుతున్నట్లు బెలగాం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పి.రాకేష్ తెలిపారు. బుధవారం నుంచి జనవరి 12వ తేదీ వరకు ఇంటింటికీ వెళ్లి సర్వే చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాలు జారీ చేశారన్నారు. సీహెచ్‌ఓ మాదిన కృష్ణారావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

వజ్రపుకొత్తూరు: కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సీహెచ్ ఈశ్వరమ్మ కోరారు. పొల్లాడ, సుంకరజగన్నాథపురం గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భవ హెల్త్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఏపీఎం కె.జాంభవతి, ఈవోపీఆర్డీ డి.తిరుమలరావు, సర్పంచ్ ఎ.గోవిందరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి



కాశీబుగ్గ: అంగన్‌వాడీల నుంచి వినతిపత్రం స్వీకరిస్తున్న మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని అంగన్‌వాడీలు కోరారు. ఈ మేరకు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును పలాసలోని తన క్యాంప్ కార్యాలయంలో బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు.
టెక్కలి: ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను అంగన్‌వాడీ కార్యకర్తలు టెక్కలిలో కలిసి వినతిపత్రం అందజేశారు.
కవిటి: తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌కు బల్లిపుట్టుగలో అంగన్‌వాడీలు వినతిపత్రం అందజేశారు.

ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం

సోంపేట: ఏపీటీఎఫ్ సోంపేట మండలశాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. స్థానిక బాలికోన్నత పాఠశాలలో బుధవారం ఎన్నిక ప్రక్రియ జరిగింది. గౌరవ అధ్యక్షులుగా బి.చక్రధర్, అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా డి.గోవిందరావు, ఎ.ఢిల్లీరావు, డి.రవీంద్రభారతి, పి.రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా జి.తిరుపతిరావు, కార్యదర్శులుగా కె.సంధ్య, బి.మురళి ఎన్నికయ్యారు.

సీసీ కాలువకు శంకుస్థాపన

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధి 21వవార్డులో సీసీ కాలువ పనులకు బుధవారం శంకుస్థాపన జరిగింది. కౌన్సిలర్ పప్పల ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు హాజరై భూమిపూజ చేపట్టారు. గడప గడపకు మన ప్రభుత్వ నిధులు రూ.రెండు లక్షలు, మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.లక్షా యాభైవేలు కేటాయించి 113 మీటర్లు ఒకటి, 75 మీటర్ల సీసీ కాలువకు నిర్మాణాల పనులు ప్రారంభించారు. ముఖ్యనాయకుడు హనుమంతు విజయకుమార్‌దొర (చిట్టి), పశు వైద్యుడు డాక్టర్ వెంకటరావు ఉన్నారు.

క్రీడా సందడి

గ్రామీణుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయాలనే ఉద్దేశంతో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'ఆడుదాం–ఆంధ్రా' క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి. రెండో రోజైన బుధవారం జరిగిన పోటీల్లో యువకులు, విద్యార్థులు, వృద్ధులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబర్చారు. క్రీడా పోటీలతో ఊరూరా సందడి వాతావరణం నెలకుంది. పోటీలను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించగా.. వలంటీర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు భాగస్వాములయ్యారు.



కోటబొమ్మాళి హైస్కూల్ మైదానంలో టెన్నిస్ ఆడుతున్న క్రీడాకారులు



కంచిలి: మఠం సరియాపల్లి జెడ్పీ హైస్కూల్ మైదానంలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి



మందస: శ్రీరాజా శ్రీనివాస స్మారక జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ డొక్కరి దానయ్య



సంతబొమ్మాళి: నౌపడలో క్రికెట్ ఆడుతున్న కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి



నందిగాంలో టాస్‌వేసి క్రికెట్ క్రీడను ప్రారంభిస్తున్న కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్. చిత్రంలో ఎంపీపీ శ్రీరామమూర్తి



కవిటి: శిలగాంలో వాలీబాల్ క్రీడాకారులతో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కడియాల ప్రకాష్



సోంపేట: జింకిభద్రలో బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్

ఏపీటీఎఫ్ క్యాలండర్ ఆవిష్కరణ



కోటబొమ్మాళి:క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం



కాశీబుగ్గ: క్యాలండర్ ఆవిష్కరణలో మహిళలు

కోటబొమ్మాళి: ఏపీటీఎఫ్–2024 క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో బుధవారం జరిగింది. ఎంఈవో–1 ఎస్.అప్పలరాజు క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పూజారి రమేష్‌బాబు, సనపల మురళీధర్ పాల్గొన్నారు.

సాయిబాబా క్యాలెండర్..

కాశీబుగ్గ: పలాస శివాజీనగర్ షిర్డీసాయిబాబా మందిరంలో ఆలయ క్యాలండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్, ఆలయ ధర్మకర్త దువ్వాడ శ్రీధర్‌బాబా, జంట పట్టణాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

మండల వనరుల కేంద్రంలో..

వజ్రపుకొత్తూరు: మండల విద్యా వనరుల కేంద్రంలో ఏపీటీఎఫ్ క్యాలండర్‌ను ఎంఈవోలు దాశరథి, బి.వెంకటరమణ ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ గౌరవ అధ్యక్షుడు రాజబాబు, సబ్ కమిటీ సభ్యులు గురుమూర్తి, ఈశ్వరరావు, దొరబాబు, రాంబాబు, సింహాచలం, మురళీకృష్ణ, ధర్మారావు, ప్రసాద్ ఉన్నారు.



వజ్రపుకొత్తూరు: క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవోలు

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి

సోంపేట: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని బాల సదన్ ప్రత్యేకాధికారి ఎస్.దుర్గ అన్నారు. వీర్‌బాలదివాస్‌ను పురస్కరించుకుని విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు మంగళవారం నిర్వహించి.. విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. పాఠశాల స్థాయి విద్యకీలకమన్నారు. కార్యక్రమంలో బాలసదన్ సూపరింటెండెంట్ ఐ.వేణుమ్మ, కొర్లాం మీహెచ్‌సీ హెల్త్‌ఎడ్యుకేటర్ శివ పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



ట్యాబ్‌లను అందజేస్తున్న వెంకటరమణారావు



కంచిలి: విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న నాయకులు

కోటబొమ్మాళి:

కొత్తపల్లి హైస్కూల్‌కు చెందిన 30 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు చేతులమీదుగా బుధవారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. వీటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మెచ్ఎం సోమేశ్వరరావు, సర్పంచ్ రాము, ఎంపీటీసీ సభ్యుడు రామం ఉన్నారు.
కంచిలి: విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మఠంసరియాపల్లి ఏపీ మోడల్ స్కూల్‌లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబ్‌లను ప్రిన్సిపాల్ ఎస్.శివప్రసాద్ అధ్యక్షతన బుధవారం పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, స్థానిక సర్పంచ్ కొణపల సురేష్, ఎంపీటీసీ సభ్యుడు బుడ్డెపు విశ్వనాథం, ఎంఈవో–2 కె. చిట్టిబాబు, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఇచ్ఛాపురం రూరల్: రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర యాదవ్ అన్నారు. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. మండలం, మున్సిపాలిటీ పరిధిలో రైతుల భరోసా కేంద్రాల వద్ద ధాన్యం సేకరణ కేంద్రాలను ఇప్పటికే అధికారులు ప్రారంభించిన నేపథ్యంలో రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఈఓ భుజంగరావు, ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఎంపీపీ బోర పుష్ప, మండల, పట్టణ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తలు పి.రాజశేఖరరెడ్డి, ప్రకాశరావు పట్నాయక్, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, సర్పంచ్‌లు కారంగి త్రినాథ్‌రెడ్డి, నీలాపు సారధిరెడ్డి, నర్తు ప్రసాద్, కౌన్సిలర్లు బచ్చు జగన్‌రెడ్డి, సుగ్గు ప్రేమ్‌కుమార్‌రెడ్డి, చిడిపోతు జగన్, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావురెడ్డి, మరగ వలసయ్య పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

- వైఎస్సార్‌సీపీ టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి
- టెక్కలిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

టెక్కలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే మారుమూల గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. టెక్కలి గ్రామ సచివాలయం–5 పరిధిలోని అంజనాపురం, సవర గోపాలపురం గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి గడచిన నాలుగున్నరేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని వాణి కోరారు. నాయకులు డాక్టర్ దువ్వాడ హైందవి, దువ్వాడ నవీన, యువజన విభాగం అధ్యక్షుడు ఆర్.మురళీరెడ్డి, నాయకులు డి.గోపి, టి.లోకేశ్వరరావు, జి.అప్పలరెడ్డి, ఎ.రవికుమార్ ఉన్నారు.



అంజనాపురం సంక్షేమాన్ని వివరిస్తున్న దువ్వాడ వాణి

స్విమ్మింగ్ క్రీడాకారుడికి ఆర్థిక సాయం



గోవింద్ బెహరాకి సాయం అందజేస్తున్న శ్రీనివాసరావు

ఇచ్ఛాపురం: జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు సిద్ధమవుతున్న స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి గోవింద్ బెహరాకి స్థానిక వైద్యుడు మట్టా శ్రీనివాసరావు అండగా నిలిచారు. ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలను బుధవారం అందజేశారు. జనవరి మూడు నుంచి తొమ్మిదో తేదీ వరకు ఢిల్లీలో జరగనున్న 67వ స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) జాతీయస్థాయి పోటీల్లో గోవింద్ బెహరా పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శంకర్‌ప్రసాద్, కోచ్ బి.రామారావు, కళాశాల సిబ్బంది ఉన్నారు.

ఘనంగా వీర్‌బాల్ దివాస్



పిల్లలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: స్థానిక ప్రభుత్వ బాలసదనంలో వీర్‌బాల్ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, పెయింటింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. స్థానిక ఎంపీపీ స్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు జనార్దనరావు, ఐసీపీఎస్ యూనిట్ లీగల్ పీవో టి.లక్ష్మణరావు మాట్లాడుతూ.. వీర్‌బాల్ దివాస్ అవశ్యకతని వివరించారు. చిన్న వయసులో ధైర్య సాహసాలు ప్రదర్శించి తన ప్రాణాలనే త్యాగం చేసిన గురు గోవింద్ సింగ్ పిల్లల వీరత్వాన్ని కొనియాడారు. బాలసదనం ఇన్‌చార్జి ఆర్.సునందదేవి పాల్గొన్నరు.

అయోధ్య అక్షింతాలు ఊరేగింపు



టి.బరంపురంలో అక్షింతాలను ఊరేగిస్తున్న భక్తులు

ఇచ్ఛాపురం రూరల్: హిందూ ధర్మ పరిరక్షణ సభ్యుల ఆధ్వర్యంలో టి.బరంపురం, అరకబద్ర, పి.శాసనాం, జె.శాసనాం, జయపురం గ్రామాల్లో అయోధ్య రాముని అక్షింతాలను భక్తులు శోభయాత్రగా ఊరేగించారు. ముందుగా కన్యకాపరమేశ్వరి, సీతారాముల ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం రామనామ సంకీర్తనల మధ్య ఇంటింటికీ వెళ్లి అక్షింతాలు, రాముని చిత్రపటం, ఆహ్వాన పత్రికలను అందజేశారు. కార్యక్రమంలో తిప్పన ధనుంజయరెడ్డి, రాంప్రసాద్, సత్యం, మోహనరావు, దుర్యోధన, లోకేశ్, శ్రీను, రంగా, వంశీ ఉన్నారు.

పాఠశాలల సందర్శన



దేవళభద్రలో భోజనాన్ని రుచి చూస్తున్న పగడాలమ్మ

నందిగాం: ఉపాధ్యాయులు ఉత్తమ బోధన చేయాలని టెక్కలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారిణి జి.పగడాలమ్మ సూచించారు. నర్సిపురం, దేవళభద్ర ఉన్నత పాఠశాలలను బుధవారం సందర్శించారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాన్ని పరిశీలించారు. పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి చెందారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి బోధనలో మెలకువలు తెలియజేశారు. పదో తరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రణాళికలు రచించుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజనాలను కూడా తనిఖీ చేశారు. ఆమె వెంట దేవళభద్ర, లఖిదాసుపురం, నౌగాం ప్రధానోపాధ్యాయులు డి.పూర్ణిమ, ఎస్.అమ్మన్నమ్మ, శ్రీనివాసరావు, ప్రకాశరావు, అనిల్ ఉన్నారు.

రూ.49 కోట్లతో బడ్జెట్ ఆమోదం



మాట్లాడుతున్న ఎంపీపీ దానయ్య

మందస: మందస మండల బడ్జెట్ సమావేశం ఎంపీపీ డొక్కరి దానయ్య అధ్యక్షతన బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశం మందిరంలో జరిగింది. బడ్జెట్ వివరాలను ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు వినిపించగా, సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సవరణ బడ్జెట్ ఆదాయం రూ.32.68 కోట్లు, వ్యయం రూ.32.47 కోట్లు, మిగులు రూ.20.96 లక్షలుగా ఆమోదించారు. అలాగే 2024–25 సంవత్సరానికి అంచనా బడ్జెట్‌ను ఆదాయం రూ.49.55 కోట్లు, వ్యయం రూ.49.54 కోట్లు కాగా, మిగులు బడ్జెట్‌గా రూ.10 లక్షలుగా ఆమోదించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దానయ్య మాట్లాడుతూ.. మందస మండలాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎంపీపీ నిధుల నుంచి రూ.73 లక్షలను మంచినీరు, ప్రయాణికుల విశ్రాంతి భవనాలు, రక్షణగోడలకు నిధులు మంజూరు చేశామన్నారు. కాగా సమావేశం సాదాసీదాగా జరిగింది. అధికారులు కూడా ఇద్దరు అధికారులు తప్ప ఎవ్వరూ హాజరు కాలేదు. సభ్యులు కూడా కోరం మేరకే వచ్చారు. వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, ఏవో బూరగాన రుష్యేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ మద్దిల కృష్ణమూర్తి, ఈఓపీఆర్డీ అరసాడ రఘుపతిరావు, ఐసీడీఎస్ పీఓ కె.వసుంధరాదేవి, ఏపీవో బి.వి.హరికృష్ణ ఉన్నారు.

నేటి నుంచి పాఠశాల సముదాయాలు

టెక్కలి రూరల్: పాఠశాలల సముదాయాలను గురు, శుక్రవారాల్లో నిర్వహించనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ఇందులో భాగంగా గురువారం తెలుగు, గణితం, సైన్స్ సబ్జెక్టులకు, శుక్రవారం ఇంగ్లిష్, హిందీ, సాంఘీకశాస్త్రలకు సముదాయాలు నిర్వహించనున్నారు. అలాగే ప్రాథమిక, పాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు వేర్వేరుగా నిర్వహించనున్నారు. గురువారం టెక్కలి, నందిగాం మండలాలకు సంబంధించిన ఉపాధ్యాయులకు టెక్కలిలో సమావేశాలు ఉంటాయని ఉపవిద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ తెలిపారు.

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో విద్యుత్ కోత రేపు

కాశీబుగ్గ: పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల వ్యాప్తంగా ఈనెల 29వ తేదీన విద్యుత్ కోత విధిస్తున్నట్లు పలాస డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిగ్యూటివ్ ఇంజినీర్ జి.ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పలాస 132 కేవీ సబ్‌స్టేషన్‌లో అత్యవసర మరమ్మతులు నిమిత్తం ఆ రోజు ఉదయం ఎనిమిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సరఫరాను నిలిపి వేస్తామన్నారు. ఈ విషయాన్ని పలాస, మందస, వజ్రపుకొత్తూరు, సొంపేట, కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం మండలాల వినియోగదారులు గమనించాలని సహకరించాలని కోరారు.

నందిగాం మండలంలో కూడా..

నందిగాం: నందిగాం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఇండస్ట్రీయల్ ఫీడర్‌లో శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఈఈ ఎస్.శంకరరావు తెలిపారు. చెట్ల కొమ్మల తొలగింపు, మెయింటెనెన్స్ పనుల చేపడుతున్నందున ఇండస్ట్రీయల్ ఫీడర్ పరిధిలో ఉన్న పలు రైస్, సా, ఫ్లోర్ మిల్లులు, పరిశ్రమలకు కూడా సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు గమనించాలన్నారు.

ప్రతీ ఇంటికి మంచినీరు



భూమి పూజ చేస్తున్న చైర్‌పర్సన్ పిరియా విజయ

సోంపేట: ఉద్దానం ప్రాంతంలోని ప్రతీ ఇంటికి సురక్షితమైన మంచినీటిని అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. సోంపేట మేజర్ పంచాయతీ జగనన్న కాలనీలో ఇంటింటికీ కుళాయి ఏర్పాటు పనులకు బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాలనీలో వైఎస్సార్ సుజలధార పథకం ద్వారా ప్రతీ ఇంటికి మంచినీటిని సరఫరా చేస్తామన్నారు. సోంపేట జగనన్న కాలనీలో రూ. 71 లక్షల జలజీవన్ మిషన్ నిధులతో నీటి సరఫరాకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, సర్పంచ్ నగరి ప్రభావతి, ఎంపీటీసీ సభ్యుడు పాడుగు కామేష్, పార్టీ నాయకులు మాదిన దనం, మల్లా వెంకటరమణ, కాంట్రాక్టర్ మహంతి పాల్గొన్నారు.